పిఏజి చేతికి జిపిఎఫ్ డేటా

- వివరాల కోసం రాష్ట్రానికి ఆదేశాలు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి – అమరావతి

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జిపిఎఫ్ వివరాలను సేకరించే పనిలో ప్రధాన అక్కౌంటెంట్ జనరల్ కార్యాలయం నిమగ్నమైంది. ఈ వివరాలను సాధ్యమైనంత త్వరగా తమకు పంపాలని రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. దీనికి సంబంధించి రాష్ట్ర ఆర్థిక శాఖ అధికారులు కూడా అవసరమైన సన్నాహాలు చేస్తున్నారు. అయితే ఈ వివరాలు ఎందుకు సేకరిస్తున్నారన్నది మాత్రం అధికారులు చెప్పడం లేదు. ప్రధానంగా జిపిఎఫ్ సౌకర్యం పొందే ఉద్యోగల మాస్టర్ డేటాను పిఏజి అధికారులు కోరుతుండడం, అలాగే ఖాతాలకు సంబంధించి జిపిఎఫ్ సస్పెన్స్ డేటా గణాంకాలు అందించాలని కోరడం చర్చనీయాంశంగా మారింది.

ప్రస్తుతం ఉద్యోగులకు జిపిఎఫ్ బకాయిలు కూడా చెల్లించడం లేదన్న ఆరోపణలు వస్తుండడం, అనేక సందర్భాల్లో ఉద్యోగులు బాహాటంగానే నిరసనలకు దిగడం తెలిసిందే. దీంతో అసలు ఎంతమంది ఉద్యోగులకు జిపిఎఫ్ బకాయిలు ఉన్నాయి, ఉద్యోగులు అడ్వాన్సులుగా ఎంత మొత్తం వినియోగించుకున్నారన్నది కూడా స్పష్టమైన గణాంకాలు వెలుగులోకి రావడం లేదు. ఈ నేపథ్యంలోనే ప్రధాన అక్కౌంటెంట్ జనరల్ కార్యాలయం నుంచి రాష్ట్రానికి లేఖ రావడం గమనార్హం. ఈ లేఖ ప్రకారం జిపి జిపిఎఫ్ ఉద్యోగులకు చెందిన దాదాపు 85 వేల ఖాతాల వివరాలను పిఏజికి పంపాల్సిఉంటుందని అధికారులు భావిస్తున్నారు.

జొమాటోకు రూ.175 కోట్ల లాభాలు

ముంబయి : ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ జొమాటో 2023 మార్చితో ముగిసిన త్రైమాసికంలో రూ.175 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.188 కోట్ల నష్టాలు చవి చూసింది. గడిచిన త్రైమాసికంలో సంస్థ ఫుడ్ డెలివరీ వ్యాపారం స్థూల ఆర్డర్ విలువ (జిఒవి) 28 శాతం పెరిగి రూ.8,439 కోట్లుగా నమోదయ్యింది. కాగా.. 2023-24లో మొత్తంగా రూ.351 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం 2022-23లో రూ.971 కోట్ల నష్టాలు నమోదు చేసింది. గడిచిన మార్చి త్రైమాసికంలో కంపెనీ రెవెన్యూ రూ.3,562 కోట్లకు చేరింది. 2022-23 ఇదే త్రైమాసికంలో రూ.2,056 కోట్లుగా ఉంది.

ద్రవ్యోల్బణంతో వంటింటి పై భారం..!

- శాఖహార భోజనం ప్రియం
- రేటింగ్ ఎజెన్సీ క్రిసిల్ వెల్లడి

న్యూఢిల్లీ : దేశ వ్యాప్తంగా నిత్యావసరాల సరుకుల ధరలు పెరుగుతుండటంతో వంటిల్లుపై భారం పడుతుంది. భోజన వ్యయం పెరిగినట్లు ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ డేటాను విడుదల చేసింది. ఆ వివరాల ప్రకారం.. ఈ ఏడాది ఏప్రిల్‌లో కుటుంబాల శాఖాహార భోజనం వ్యయం 8 శాతం పెరిగి రూ.27.4కు చేరింది. గతేడాది ఇదే నెలలో ప్లేట్ వ్యయం రూ.25.4గా ఉందని క్రిసిల్ తన రిపోర్ట్‌లో పేర్కొంది. మరోవైపు మాంసహారం భోజనం రేటు 4 శాతం తగ్గిందని తెలిపింది. కాగా.. ఉల్లిపాయలు, టమాటా, బంగాళదుంపలతో పాటు కూరగాయలు, పప్పుల ధరలు ఎగిసి పడటంతో శాఖహార భోజనం ఖర్చు పెరిగిందని తెలిపింది. చికెన్ ధరలు తగ్గడంతో నాన్‌వెజ్ భోజనం ఖర్చు తగ్గిందని పేర్కొంది. శాఖహారంలో రోటీ, ఉల్లిపాయ, టొమాటో, బంగాళదుంప, అన్నం, పప్పు, పెరుగు, సలాడ్ ఉండగా.. మంసాహారం భోజనంలో ఇవే పదార్థాలుంటాయి. కేవలం పప్పు స్థానంలో మాంసం, గుడ్లను చేర్చి.. లెక్కిస్తుంది. ఇందులో నూనెలు, వంటగ్యాస్, మసాలాల వ్యయాలను పరిగణలోకి తీసుకుంటుంది. ఏడాదికేడాదితో పోల్చితే గడిచిన ఏప్రిల్‌లో బియ్యం, పప్పుల ధరలు వరుసగా 14 శాతం, 20 శాతం చొప్పున పెరిగాయి. మరోవైపు జీలకర్ర, మిరపకాయలు, వంట నూనెల ధరలు తగ్గాయి. కాగా.. ఈ ఏడాది మార్చి త్రైమాసికంలో మాంసహార ప్లేట్ వ్యయం 3 శాతం పెరిగిందని తెలిపింది. సమీప భవిష్యత్తులో కూరగాయల ధరలు మరింత పెరగొచ్చని క్రిసిల్ రీసెర్చ్ డైరెక్టర్ పుషన్ శర్మ పేర్కొన్నారు. 2023 నవంబర్ నుంచి శాఖాహారం భోజన వ్యయం పెరుగుతుందన్నారు.

భారీ నష్టాల్లోంచి.. తుదకు లాభాలు..

- సెన్సెక్స్ 112 పాయింట్ల ర్యాలీ

ముంబయి : కొనుగోళ్ల మద్దతుతో దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాలతో బిఎస్ఇ సెన్సెక్స్ తుదకు 112 పాయింట్ల లాభంతో 72,776 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 49 పాయింట్లు రాణించి 22,104కు చేరింది. ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు.. కొనుగోళ్ల మద్దతుతో మధ్యాహ్నం తర్వాత పుంజుకున్నాయి. ఉదయం 72,477 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమై.. ఓ దశలో 71,866 కనిష్ఠాన్ని తాకింది. ఇంట్రాడే కనిష్ఠాల నుంచి సెన్సెక్స్ 910 పాయింట్ల మేర పుంజుకోవడం విశేషం. సెన్సెక్స్ 30 సూచీలో ఏషియన్ పెయింట్స్, సన్‌ఫార్మా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, టిసిఎస్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు అధికంగా లాభపడిన వాటిలో ముందు వరసలో ఉన్నాయి.

ఇవి బ్యాటరీ ధరలు భారం

- రాయల్ ఎన్‌ఫీల్డ్ ఎండి వెల్లడి

న్యూఢిల్లీ : విద్యుత్ వాహనాల బ్యాటరీల ధరలు అధికంగా ఉన్నాయని రాయల్ ఎన్‌ఫీల్డ్ మేనేజింగ్ డైరెక్టర్ సిద్ధార్థ్ లాల్ అన్నారు. విద్యుత్ మోటార్ సైకిల్ తయారీకి పెద్ద బ్యాటరీలు అవసరమవుతాయన్నారు. ప్రస్తుతం బ్యాటరీల పరిమాణం పరంగా పెద్దగా ఉన్నాయన్నారు. బరువు కూడా ఎక్కువగానే ఉన్నాయన్నారు. దీనివల్ల పెట్రోల్ ద్విచక్ర వాహనాలతో పోలిస్తే ఇవిల వ్యయం బాగా పెరుగుతుందని లాల్ ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. 2025 నాటికి తమ తొలి విద్యుత్ మోటార్ సైకిల్‌ను తీసుకొస్తామని ఇది వరకే ప్రకటించినప్పటికీ.. ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ మరింత ఆలస్యం కానుందన్నారు. ఇవి మోటార్ సైకిల్ తీసుకొచ్చే ఆలోచన ఉన్నప్పటికీ తాము తొందరపడడం లేదన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఇప్పటికీ ఇవిలకు డిమాండ్ పెద్దగా లేదన్నారు. బ్యాటరీల బరువు తగ్గి, వాటి ధరలు అందుబాటులోకి వచ్చే వరకు ఆశించిన స్థాయిలో డిమాండ్ ఉండకపోవచ్చన్నారు. అయినప్పటికీ తాము సొంతంగా ఓ ఇవి మోటార్ సైకిల్‌ను అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. అదే విధంగా స్పెయిన్‌కు చెందిన స్టార్క్ మోటార్ సైకిల్‌తో మరో ప్రాజెక్ట్‌పై పని చేస్తున్నామన్నారు.

MANAPPURAM HOME FINANCE LTD.

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
గతంలో మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN : U65923K12010PIC039179
రిజిష్టర్డు ఆఫీసు: 4/470ఏ (ఓల్డ్), డబ్ల్యు/638/ఏ (న్యూ), మణప్పురం హౌస్ వలపాడ్ త్రిషూర్, కెరళ-680567
కార్పొరేట్ ఆఫీసు: మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్, 3వ అంతస్తు, యూనిట్ నెం.301 నుండి 315, ఎ వింగ్, 'కనకియ వాల్ స్ట్రీట్', అందేరి-కుర్లా రోడ్, అందేరి ఈస్ట్, ముంబయి-400093, మహారాష్ట్ర. **ఫోన్ నెం.** 022-66211000, వెబ్‌సైట్: www.manappuramhomefin.com

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** ("MAHOFIN") యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ *[యాక్ట్] 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి నోటీసులో తెలిపిన విధంగా రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొన్న మొత్తం తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ **డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందినారు, సదరు రూల్స్ యొక్క 9తో చదువబడే సదరు *[చట్టం] యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను సంక్రమించిన అధికారాలను వినియోగించి క్రింద వివరించబడిన ఆస్తిని దిగువసంతకందారుడు **లాంఛనప్రాయంగా స్వాధీనం** చేసుకున్నారని ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. సదరు ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు నిర్వహించరాదని, దిగువ సంబంధిత ఆస్తులతో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు మొత్తం **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క చార్జ్‌కు లోబడి మాత్రమే జరుగవలెనని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

క్ర. సం	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత పేరు/ లాన్/ బ్రాంచ్	స్వాధీనపరచబడిన వడ్డీకి సంబంధించి సెక్యూర్డ్ అస్సెట్ యొక్క వివరణ	పంపబడిన డిమాండ్ నోటీసు తేది & బాకీపడిన మొత్తం	స్వాధీనతా తేది
1	గుండాల శేఖర్ గుండాల భాగ్యలక్ష్మి గుండాల చినవెంకయ్య **/NHL00310000544/** విజయవాడ	డోర్ నెం.8-294/1, 8-294, డి.నెం.721/2, అసిస్ట్ నెం.386, 387, పంచాయతీ కార్యాలయం దగ్గర, పెనుమాక, యర్రబాలెం రోడ్, నవులూరు, మంగళగిరి, కృష్ణా-522503, ఆం.ప్ర, మెయిన్ రోడ్ , గుంటూరు, పి.ఓ, యర్రబాలెం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, పిన్: 522503	22-02-2024 & Rs. 14,69,310/-	10-05-2024

తేది: 14 మే, 2024
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్

సం/-
అధీకృత అధికారి
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

ADITYA BIRLA CAPITAL
PROTECTING INVESTING FINANCING ADVISING

ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం:- ఇండియన్ రేయాన్ కాంపౌండ్, వెరవల్, గుజరాత్-362266
శాఖ చిరునామా:- జి-కార్పొరేషన్ టెక్ పార్క్, కసర్వాడవల్లి, గోడ్‌బందర్ రోడ్డు, థానే, ఎమ్‌హెచ్-400601

డిమాండ్ నోటీసు (సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, రూల్ 3(1) కింద)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002, U/s 13(2) నోటీసు యొక్క ప్రత్యామ్నాయం సర్వీస్
మీరు క్రింద పేర్కొన్న రుణగ్రహీత షెడ్యూల్ పేర్కొన్న ఆస్తిని తనఖా పెట్టడం ద్వారా రుణం పొందారు ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎబిహెచ్‌ఎఫ్‌ఎల్) నుండి వారు పొందిన క్రెడిట్ సదుపాయాన్ని తిరిగి చెల్లించడంలో డీఫాల్ట్ అయినందున దిగువ పేర్కొన్న విధంగా రుణగ్రహీతలకు నోటీసు ఇవ్వబడింది. మరియు వారి ఖాతాలను ఆర్‌బిఐ కంపెనీ పుస్తకాలలో మార్గదర్శకాల ప్రకారం నాన్-పర్ఫార్మింగ్ అసెట్‌గా వర్గీకరించబడింది. ఆ తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యురిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం (SARFAESI యాక్ట్)లోని సెక్షన్ 13(2) క్రింద ఎబిహెచ్‌ఎఫ్‌ఎల్ డిమాండ్ నోటీసును జారీ చేసింది. ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు చివరిగా తెలిసిన చిరునామాకు తద్వారా పైన పేర్కొన్న మొత్తం మరియు యాదృచ్ఛిక ఖర్చులు, ఖర్చు, ఛార్జీలు మొదలైన వాటిపై కాంట్రాక్టు రేటుతో మరింత వడ్డీతో పాటు మొత్తం బకాయిని తిరిగి చెల్లించమని వారిని కోరడమైనదని డిమాండ్ నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే, సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, (SARFAESI యాక్ట్) లోని రూల్ 3 ప్రకారం డిమాండ్ నోటీసు ప్రచురణ ద్వారా కూడా అందించబడుతోంది.

క్ర. సం.	రుణగ్రహీత/సహ రుణగ్రహీత మరియు హామీదారులు/సహ హామీదారుల పేరు మరియు చిరునామా లోను ఖాతా నం.	ఎన్‌పిఎ తేది	డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం/తేది నాటికి
1	**1. దూపగుంట్ల దుర్గా భావన,** ఫ్లాట్ నం.ఎఫ్‌ఎఫ్-105, ఒకటవ అంతస్తు, శ్రీనివాస ఎన్‌క్లెవ్ ఆర్.ఎస్.నం.468/3సి, 468/1డి, ఉషోదయ పబ్లిక్ స్కూల్ వద్ద, కంచికచెర్ల గ్రామ పంచాయతీ మరియు మండలం, కృష్ణాజిల్లా, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-521108. **2. శ్రీ.పవన్ వెంకట సాయి జనరల్ స్టోర్,** ఫ్లాట్ నం.ఎఫ్‌ఎఫ్-105, ఒకటవ అంతస్తు, శ్రీనివాస ఎన్‌క్లెవ్ ఆర్.ఎస్.నం.468/3సి, 468/1డి, ఉషోదయ పబ్లిక్ స్కూల్ వద్ద, కంచికచెర్ల గ్రామ పంచాయతీ మరియు మండలం, కృష్ణాజిల్లా, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-521108. **3. దూపగుంట్ల పవన్ కుమార్,** ఫ్లాట్ నం.ఎఫ్‌ఎఫ్-105, ఒకటవ అంతస్తు, శ్రీనివాస ఎన్‌క్లెవ్ ఆర్.ఎస్.నం.468/3సి, 468/1డి, ఉషోదయ పబ్లిక్ స్కూల్ వద్ద, కంచికచెర్ల గ్రామ పంచాయతీ మరియు మండలం, కృష్ణాజిల్లా, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-521108. **4. దూపగుంట్ల దుర్గా భావన,** 3-75, మెయిన్ రోడ్డు, ఆంజనేయ స్వామి గుడి వద్ద, జుజ్జూరు గ్రామం, వీరుళ్లపాడు మండలం, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-521181. **5. శ్రీ పవన్ వెంకట సాయి జనరల్ స్టోర్,** 3-75, మెయిన్ రోడ్డు, ఆంజనేయ స్వామి గుడి వద్ద, జుజ్జూరు గ్రామం, వీరుళ్లపాడు మండలం, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-521181. **6. దూపగుంట్ల పవన్ కుమార్,** 3-75, మెయిన్ రోడ్డు, ఆంజనేయ స్వామి గుడి వద్ద, జుజ్జూరు గ్రామం, వీరుళ్లపాడు మండలం, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-521181. **7. శ్రీ.పవన్ వెంకట సాయి జనరల్ స్టోర్,** డో.నం.21, పంచాయతీ కాంప్లెక్స్, వినాయక గుడి ప్రక్కన, కంచికచెర్ల, కంచికచెర్ల ఎస్.ఓ., కృష్ణ, ఆంధ్రప్రదేశ్-521180. **8. దూపగుంట్ల దుర్గా భావన,** కేరాఫ్. శ్రీ పవన్ వెంకట సాయి జనరల్ స్టోర్, డో.నం.21, పంచాయతీ కాంప్లెక్స్, వినాయక గుడి ప్రక్కన, కంచికచర్ల, కంచికచెర్ల ఎస్.ఓ., కృష్ణ, ఆంధ్రప్రదేశ్-521180. Loan Account No. LNVIJPHL-06220135287 &LNVIJPHL-06220135289	03.05.2024	08.05.2024	రూ.31,60,975/- (ముప్పై ఒక్క లక్షల అరవై వేల తొమ్మిది వందల డెబ్బై ఐదు రూపాయలు మాత్రమే) 06.05.2024 వరకు బాకీ ఉన్న ప్రిన్సిపల్, బకాయిలు (పెరిగిన ఛార్జీలతో సహా) మరియు వడ్డీ.

స్థిరాస్తి వివరణ : ఆంధ్రప్రదేశ్-521108, కృష్ణాజిల్లా, కంచికచెర్ల ఎస్ఆర్ఓ, కంచికచెర్ల గ్రామ పంచాయతీ ఏరియా, కంచికచెర్ల గ్రామం వద్ద ఉన్న బేరింగ్ ఎస్ఎ.నం.లు.468/3సి, 468/1డి, స్థలంపై నిర్మించిన "శ్రీనివాస ఎన్‌క్లెవ్" పేరు మరియు శైలిలో అపార్టుమెంట్‌లో ఒకటవ అంతస్తులోని మొత్తం ఆ ముక్క మరియు పార్కింగ్ ఫ్లాట్ నం.ఎఫ్‌ఎఫ్-105 ఫ్లాట్ యొక్క ప్లింత్ ఏరియా కొలత 865 చ.అ.లు., ప్లింత్ ఏరియాతో కామన్ ఏరియా 175 చ.అ.లు., పార్కింగ్ 100 చ.అ.లు. తో అవిభక్త మరియు పేర్కొనబడని ఉమ్మడి హక్కు విస్తీర్ణం 43 చ.గ.లు. బయట మొత్తం విస్తీర్ణం 1925.65 చ.గ.లు. మరియు మొత్తం స్థలం సరిహద్దులు : **తూర్పు :** కుర్ర కిరణ్ కుమార్ ఆస్తి, **పడమర :** కుర్రా కిరణ్ కుమార్ ఆస్తి. **ఉత్తరం :** 40 అ.లు. వెడల్పు రోడ్డు, **దక్షిణం :** నాగవరపు రామారావు మరియు ఇతరుల ఆస్తి. పేర్కొన్న ఫ్లాట్ సరిహద్దులు : **తూర్పు :** ఓపెన్ టు స్కై, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** కామన్ కారిడార్, ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఓపెన్ టు స్కై,

వడ్డీ మరియు ఖర్చు, ఛార్జీలు, ఖర్చులతో పాటు సదరు మొత్తాన్ని ఈ నోటీసు ప్రచురించిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలో చెల్లించవలసిందిగా ఇక్కడ పేర్కొన్న రుణగ్రహీతలను మేము ఇందు మూలంగా పిలుస్తున్నాము. విఫలమైనయెడల రుణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారుల యొక్క సెక్యూర్డ్ అసెట్స్‌ను స్వాధీనం చేసుకోవడంతో సహా అన్ని లేదా ఏదైనా ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సెక్యూర్డ్ అసెట్స్‌కు వ్యతిరేకంగా ఈ చట్టం యొక్క నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకునే స్వేచ్ఛ మాకు ఉంటుంది.
దయచేసి SARFAESI చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం, కంపెనీ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా పైన పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్లలను అమ్మకం, లీజు చేయకుండా మీరందరూ నిషేధించబడ్డారు. మీ ద్వారా ఏదైనా ఉల్లంఘన జరిగితే SARFAESI చట్టంలోని పేర్కొన్న సెక్షన్ యొక్క సెక్షన్ 29 మరియు/లేదా దీనికి సంబంధించి ఏదైనా ఇతర చట్టపరమైన నిబంధనల కింద నిర్దేశించిన శిక్షా నిబంధనలను అమలు చేయాల్సి వస్తుంది.
దయచేసి సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8) ప్రకారం, ఎబిహెచ్‌ఎఫ్‌ఎల్ యొక్క బకాయిలు అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఎబిహెచ్‌ఎఫ్‌ఎల్ ద్వారా అమ్మకానికి లేదా బదిలీకి నిర్ణయించిన తేదికి ముందు ఎప్పుడైనా ఎబిహెచ్‌ఎఫ్‌ఎల్ కి టెండర్ చేయబడితే, సెక్యూర్డ్ అసెట్ ఎబిహెచ్‌ఎఫ్‌ఎల్ ద్వారా విక్రయించబడదు మరియు ఎబిహెచ్‌ఎఫ్‌ఎల్ ద్వారా సెక్యూర్డ్ అసెట్‌ని బదిలీ చేయడం లేదా విక్రయించడం వంటి తదుపరి చర్యలు తీసుకోబడదు.

తేది: 14.05.2024
ప్రదేశం: కృష్ణ

సం/- అధీకృత అధికారి
(ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)

బస్సుల కొరత

- ప్రజలకు తీవ్ర ఇక్కట్లు
- దూర ప్రాంత సర్వీసులూ లేవు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎన్నికలవేళ రాష్ట్రంలో ప్రయాణికులకు బస్సుల కొరత ఏర్పడింది. వారిని గమ్యస్థానాలకు చేర్చేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండానే, ఆర్‌టిసి అధికారులు ఆయా డిపోల్లో ఉన్న బస్సులను ఎన్నికల సామగ్రి, సిబ్బందిని తరలించేందుకు వినియోగించారు. ప్రతి డిపోలోనూ అత్యధిక బస్సులను వీటి కోసమే ఉపయోగించారు. దీంతో ఈ విషయం తెలియని ప్రయాణికులు బస్టాండ్‌లలో, రిజర్వేషన్ స్టాల్‌లలో గంటల తరబడి వేచి చూశారు. బస్టాండ్‌లలో ఉన్న ఆర్‌టిసి అధికారులు బస్సులు లేవని, ఇప్పుడే రావని.. ఇతర ప్రత్యామ్నాయ మర్గాల ద్వారా గమ్యస్థానాలకు వెళ్లాలంటూ కనీసం ప్రకటన కూడా చేయలేదు. దీంతో ఆర్‌టిసి డిపో అధికారులతో ప్రయాణికులు తీవ్ర వాగ్వాదానికి దిగారు. సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. దీంతో అనేక మంది ఇళ్లకు తిరుగుపయనమయ్యారు.

సమయానికి లేని దూర ప్రాంత సర్వీసులు

రాష్ట్రంలో ఎన్నికల నేపథ్యంలో ఈసారి లక్షలాది మంది ఉద్యోగులు, వ్యాపారస్తులు, ఇతర వర్గాల వారు ఓటు హక్కు వినియోగించుకునేందుకు తరలిపచ్చారు. వీరంతా శుక్ర, శని, ఆదివారాల్లో ఇళ్లకు చేరుకున్నారు. ప్రధానంగా హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ముంబయిలలో వివిధ ఉద్యోగాలు, ఉపాధి పనుల్లో నిమగ్నమైన వీరంతా సొంతూళ్లకు క్యూ కట్టారు. అయితే సోమవారంతోనే వీరికి సెలవులు ముగియటం, ఇతరత్రా కారణాలతో ఓటు వేసిన వెంటనే.. వారు ఉద్యోగాలు చేసే ప్రదేశాలకు పయనమయ్యారు. వారి కోసం ఆర్‌టిసి అధికారులు ఎటువంటి స్పెషల్ సర్వీసులు వేయలేదు. ఉన్న సర్వీసులు కూడా సమయానికి రాలేదు. దీంతో విజయవాడ, గుంటూరు, రాజమండ్రి, విశాఖతోపాటు రాష్ట్రంలోని ప్రధాన బస్టాండ్లన్నీ దూర ప్రాంతాలకు వెళ్లే వారితో కిటకిటలాడిపోయాయి. మధ్యాహ్నం నుంచి సోమవారం రాత్రి వరకు వేచి ఉన్నా వీరికి బస్సులు దొరకలేదు. ఓవైపు లగేజీ, మరో వైపు గంటల తరబడి నిలబడటం తదితర కారణాలతో ప్రయాణికులు నానా అవస్థలు పడ్డారు. ఆర్‌టిసి సర్వీసులు అనుకున్న సమయానికి రాకపోవటం, వచ్చినా వాటిలో సీట్లు లేకపోవటంతో చాలా మంది ప్రయాణికులు ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు, ట్యాక్సీలు, కార్లను ఎంచుకుని, వారికి అధిక మొత్తంలో చెల్లించి మరీ గమ్యస్థానాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.

అభ్యర్థులకు క్రాస్ ఓటింగ్ గుబులు

ప్రజాశక్తి-అమరావతిబ్యూరో

రాష్ట్రంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 'క్రాస్ ఓటింగ్' అభ్యర్థులను కలవరపెడుతోంది. రాష్ట్రంలో అటు పార్లమెంట్‌కు, ఇటు అసెంబ్లీకి ఒకేసారి ఎన్నికలు జరగటంతో ఓటర్లకు రెండు ఓట్లు వేసే అవకాశం వచ్చింది. దీంతో ఎమ్మెల్యే ఓటు ఒక పార్టీ అభ్యర్థికి, ఎంపి ఓటు మరో అభ్యర్థికి వేసే అవకాశం లభించింది. అనేకచోట్ల ఆ తరహాలో పోలింగ్ జరిగిందంటూ వస్తున్న సమాచారం ఎన్‌డిఎ కూటమితో పాటు, వైసిపి అభ్యర్థులను ఆందోళనకు గురిచేస్తోంది. కూటమిలో జనసేన అభ్యర్థులు పోటీ చేసిన చోట క్రాస్ ఓటింగ్ జరిగిందని చెబుతున్నారు. కొన్ని చోట్ల కూటమి ఓట్లు బదిలీ కాలేదని అంటుండగా, మరికొన్ని చోట్ల పార్టీల కతీతంగా ఒక సామాజిక తరగతికి చెందిన వారందరూ ఆ పార్టీకి ఓటు వేశారని అంటున్నారు. కాకినాడ, మచిలీపట్నం వంటి చోట్ల ఈ పరిస్థితి విజయావకాశాలను సైతం ప్రభావితంచేసేలా ఉందని సమాచారం. కొన్ని నియోజకవర్గాల్లో అసెంబ్లీ స్థానాల్లో జనసేకు వేసిన వారు పార్లమెంటుకు వేరే పార్టీకి వేసినట్లు చెబుతున్నారు.

ఒకే రకమైన గుర్తులతో...

జనసేన పోటీలో లేని చోట గాజుగ్లాసును ఎన్నికల కమిషన్ ఫ్రీ సింబల్‌గా ప్రకటించడంతో పలు స్థానాల్లో గందరగోళానికి గురిచేసింది. కొన్ని చోట్ల గ్లాసును పోలిన బక్కెట్, పెన్ హోల్డర్‌ను కేటాయించింది. అలాగే పలు చోట్ల దాదాపుగా ఒకే పేరు గల వారు అభ్యర్థులుగా ఉండడం కూడా అయోమయానికి గురిచేశాయి,

ఇసికి టిడిపి వరుస ఫిర్యాదులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో పోలింగ్ సందర్భంగా జరిగిన ఘటనలపై ఎన్నికల కమిషన్‌కు టిడిపి వరుస ఫిర్యాదులు చేసింది. శ్రీకాకుళం అసెంబ్లీ టిడిపి అభ్యర్థి గొండు శంకర్‌పై వైసిపి కార్యకర్తలు దాడి చేశారని ఆ పార్టీ సీనియర్ నేత దేవినేని ఉమామహేశ్వరరావు... రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి లేఖ ద్వారా ఫిర్యాదు చేశారు. యర్రగొండపాలెం నియోజకవర్గం వైసిపి కార్యకర్తలు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని పేర్కొన్నారు. నరసారావుపేట ఎంపి అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు వాహనాలను వైసిపి కార్యకర్తలు ధ్వంసం చేశారని అన్నారు. ఆమదాలవలసలో తమ్మినేని సీతారం సతీమణి వాణిశ్రీ బూత్ ఆక్రమణలకు పాల్పడ్డారని తెలిపారు. ఓడిపోతున్నామనే భయంతో సజ్జల రామకృష్ణారెడ్డి వాస్తవాలను కప్పిపుచ్చి ఎన్నికల కమిషన్‌పై నిందలు వేస్తున్నారని దేవినేని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని హైజాక్ చేసేందుకు వైసిపి ప్రయత్నిస్తోందని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఎ షరీఫ్, బిజెపి నేత లంకా దినకర్, జనసేన నేత కెకె శరథ్ టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో అన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయంలో పనిచేస్తున్న ధనంజయరెడ్డి.. వైసిపి నేతలకు మేలు చేసేలా వ్యవహరించాలంటూ కలెక్టర్లకు సూచనలిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా వైఎస్ జగన్ ఫోన్ ద్వారా ఓటర్లకు సందేశం పంపారని టిడిపి రాజ్యసభ మాజీ సభ్యులు కంభంపాటి రామ్మోహన్‌రావు ఆరోపించారు.

TATA

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిష్టర్డు చిరునామా: 11వ అంతస్తు, టవర్ ఏ, పెనిన్‌సులా బిజినెస్ పార్క్, గణ